# వార్డెన్ నీరజ



## సిద్ధవరం సంధ్యాలక్ష్మి

ఉమెన్స్ హాస్టల్ వార్డెన్ నీరజ ఆలోచిస్తూ అటూ ఇటూ పచార్లు చేస్తోంది. రూమ్ నంబర్ తొమ్మిదిలో నుండి ఒకటే నవ్వులు, కోలాహలం. మధ్యమధ్యన చప్పట్లు, కేరింతలు. నాలుగో నంబరు రూమ్‌లోని సునీత, హైమ, ఐదో నంబరు రూమ్‌లో నిరుచిక, పద్మిని, ఎనిమిదో నంబరులోని నళిని, చాందిని...

అందరూ తొమ్మిదిలో చేరారు. తొమ్మిదో నంబరు రూమ్‌లో ఆరునెలల క్రితం చేరిన శాంతి చుట్టూ అందరూ చేరారు. శాంతి అందాల రాణి. పసిమి ఛాయతో బాపూ బొమ్మలా, మెరుపుతీగలా మెరిసిపోతూంది. ఆ అమ్మాయి అమెరికాలో పెరిగి వచ్చింది. ఆమెకు డబ్బుకు కొదవ లేదు. రోజూ సాయంత్రం అందరూ ఆమె చుట్టూ చేరుతారు.

వార్డెన్ నీరజ గంటసేపటి నుండి వాళ్లను గమనిస్తోంది. రాను రానూ తొమ్మిదో నంబరు రూమ్‌లో నవ్వుల జోరు పెరుగుతోంది. వార్డెన్ నీరజ మెల్లగా వెళ్లి తొమ్మిదో నంబర్ రూమ్ దగ్గర నిలబడింది. లోపలి నుండి నవ్వులు, మాటలు వినబడుతున్నాయి.

"అయితే, శాంతీ! ఇంతకీ రాత్రి బర్త్‌డే పార్టీకి వెడుతున్నావా, లేదా?"

"అమ్మో! నాకు భయం వేస్తోందే... నే నొక్కదాన్నీ వెళ్లాలా?" బేలగా శాంతి గొంతు.

మళ్లీ అందరి నవ్వులు.

"అదేమిటో... పానకంలో పుడకలా నీ వెనుక మేం ఎందుకు?" అంది రుచిక.

"అయినా మమ్మల్ని పిలిస్తే మేం కూడా వచ్చేవాళ్లం!" అంది హేమ.

"అది కాదే...." నసిగింది శాంతి.

"అమెరికాలో పెరిగి వచ్చావు. అక్కడ డేటింగ్స్ మామూలే కదే!" అంది హైమ.

"రాత్రికి రాకపోతే మన వార్డెన్ రాక్షసి తిడుతుందని భయమా? మీ వాళ్లెవరికో సీరియస్‌గా ఉందని ఫోను వచ్చిందని చెప్పు!" అంది నళిని.

"అదికాదు.... అతనింట్లో ఎవరూ లేరని చెప్పాడు. అదీగాక అతన్ని నిజంగా ప్రేమిస్తే ...." ఇక చెప్పలేకపోయింది శాంతి.

మళ్లీ అందరూ చప్పట్లు, నవ్వులూ.

"శాంతీ! నువ్వొక ఫూల్‌వి! ప్రేమించినవాడు ఆహ్వానించినప్పుడు మనఃస్ఫూర్తిగా ఎంజాయ్ చెయ్యి! మురళి ఎంతో మంచివాడు. నవమన్మథుడులాంటి అందగాడు. సంశయించకు!" రుచిక ధర్మబోధ.

"ము...ము....ముద్దంటే చేదా ... నీ కిపు డా ఉద్దేశం లేదా?" రాగాలు తీసింది పద్మిని.

"అమెరికాలోని విచ్చలవిడితనం నచ్చకే మావాళ్లు నన్నిక్కడ చదివిస్తున్నారు. రేపు ఏదైనా జరిగితే అసలు తలెత్తుకోలేను!" భయంగా అంది శాంతి.

"అమెరికా అమ్మాయి అమ్మమ్మలా మాట్లాడుతోందే...!" అంది హైమ. మళ్లీ అల్లరిగా నవ్వులు.

"అసలు నిజంగా నువ్వు మురళిని ఇష్టపడుతున్నావా, లేదా?" పద్మిని సందేహం.

"రియల్లీ ఐ లవ్ హిమ్ సో మచ్!"

"మరిక సందేహం దేనికి? ప్రేమించినవాళ్లకు ఒకరి మీద ఒకరికి నమ్మకం ఉండాలి. ఒకరిలో ఒకరు ఐక్యం అయిపోవాలి. అక్కడ అపనమ్మకానికి తావుండకూడదు!" ప్రేమకు నిర్వచనం పలికింది సునీత.

"మన సునీలను చూడు, ప్రేమించిన వాడితో ఎంతో స్వేచ్ఛగా తలెత్తుకు తిరుగుతోంది!" అంది హైమ.

"స్వేచ్ఛగా తిరగటం ఏమిటే... ఇద్దరూ ఐదు నెలల నుండి చెక్కేస్తే...!"

"నిజం?!" భయంగా అంది శాంతి.

మళ్లీ అందరూ పడీపడీ నవ్వారు.

ఇంతలో డిన్నర్ బెల్ మోగింది. అంతవరకూ వాళ్ల సంభాషణ విన్న వార్డెన్ నీరజ మెల్లగా అక్కడినుండి వెళ్లిపోయింది. అందరూ నవ్వుతూ తుళ్లుతూ సరదాగా డిన్నర్ కానిచ్చారు. నీరజ వాళ్లని ఓ కంట కనిపెడుతూనే ఉంది.

ఆమెకు మధ్యమధ్యలో ఇలాంటి కేసులు మామూలే అయినా ఎప్పటికప్పుడు అమ్మాయిలు తప్పుదోవ పడకుండా శాయశక్తులా ప్రయత్నం చేస్తుంది. ఉడుకు రక్తం, కోరికల వేడి, రంగుల ప్రపంచంలో అందమైన అబ్బాయిల కల్లబొల్లి కబుర్లకు కొంతమంది అమ్మాయిలు మోసపోతూంటారు. నీరజ తీవ్రంగా ఆలోచిస్తూ అటూ ఇటూ పచార్లు చేస్తోంది. శాంతిని బయటకు వెళ్లకుండా ఆపేయాలి అనుకుంది.

బయట వాన కురుస్తోంది. రాత్రి ఎనిమిది గంటల సమయం.

లేత గులాబీ రంగు డ్రెస్ వేసుకుని అందంగా తయారైంది శాంతి. శాంతి తయారయింది అనే బదులు స్నేహితులు అలా తయారుచేసి తరిమారు అనడం సబబు.

శాంతి భయంభయంగా వార్డెన్ దగ్గరకి వచ్చింది.

"మేడమ్!" భయంగా పిలిచింది శాంతి.

పుస్తకం చదువుతున్న వార్డెన్ నీరజ తలెత్తి చూసింది. ఎదురుగా శాంతి, సునీల నిల్చుని ఉన్నారు.

"మేడమ్....!" కాళ్లమీద పడిపోయింది సునీల. వెక్కిళ్లు పడి ఏడుస్తోంది.

దూరం నుండి శాంతిని గమనిస్తున్న వాళ్లందరూ సునీల ఏడుపు చూసి అక్కడ గుమిగూడారు.

"ఏమైంది? చెప్పకుండా ఏడిస్తే ఎలా?" అంది ఆమె తల నిమురుతూ.

"ఇన్ని రోజులూ నన్నే పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు కిరణ్. నేను లేకుండా బతకలేనన్నాడు. తన అవసరాలు తీరాక, ఇప్పుడు వాళ్ల మేనకోడల్ని పెళ్లి చేసుకుని వచ్చాడు మేడమ్!" ఏడుస్తూ చెప్పింది సునీల.

వార్డెన్‌కు అరికాలిమంట తలకెక్కింది. ప్రేమలో పడినవాళ్లు తనను నమ్మించటానికి ఎన్ని నాటకాలు ఆడతారో, అది కుదరనప్పుడు తన కళ్లుగప్పి ఎలా వెడతారో ఆమెకు అనుభవమే.

కోపాన్ని కంట్రోల్ చేసుకోవటానికి ప్రయత్నిస్తూ "నేను ఇక్కడ ఉన్న ప్రతి అమ్మాయినీ వేయి కళ్లతో గమనిస్తూంటాను. ఎలాంటి అవకాశం ఇవ్వకుండా కంటికి రెప్పలా కాపాడుతూంటాను. నువ్వు నా నుండి తప్పించుకుని మీ చుట్టాల ఇంట్లో చేరావు!" కోపంగా అంది నీరజ.

"మేడమ్... ఇప్పుడు నాకు ఐదో నెల!" భయంభయంగా అంది.

"మీరే నన్ను కాపాడాలి!"

"ఇప్పుడు నేనేం చేయగలను? క్షణికానందంకోసం ప్రేమించానని కల్లబొల్లి కబుర్లు చెప్పగానే మోసపోయి నీ జీవితాన్ని బలిపెట్టావు. వెరీ గుడ్! పిల్లను కని అన్‌వెడెడ్ మదర్‌గా మిగిలిపోతావా?"

ముఖం మీద చేతులు కప్పుకుని కుమిలి కుమిలి ఏడుస్తోంది సునీల.

"తనే బాధపడుతుంటే ... ఇంకా మాటలతో బాధపెడతారెందుకు మేడమ్? అసలు నాకు తెలియక అడుగుతానూ... ఆడపిల్ల కాలుజారితే తప్పు, మగాడు అనుభవిస్తే రసికుడు! ఎందుకు ఈ తేడాలు? వాళ్లకు లేని కట్టుబాట్లు ఆడదానికి ఎందుకు?" అంది రుచిక ఆవేశంగా. రుచిక ఇలాంటి అన్యాయాలను సహించలేదు. అసలు సిసలైన ఫెమినిస్ట్. తొందరపడి ఏ పనీ చేయదు. ఒకవేళ ఏ పొరపాటు జరిగినా ధైర్యంగా ఒప్పుకుని దాని ఫలితాన్ని అనుభవిస్తుంది. రుచిక ఏదో చెప్పబోయేటప్పుడు...

"ఆపు రుచికా, నీ వాదన! ఆడదానికో న్యాయం, మగవాడికో న్యాయం ఉండకూడదు. కానీ కాలు జారి కడుపుతో ఉన్నది సునీల, కిరణ్ కాదు. అతన్ని మరో అమాయకపు పిల్ల పెళ్లి చేసుకుంది. ఈమెను చేసుకోవటానికి ఏ మహాపురుషుడు ముందుకు వస్తాడు? ఈ విషయం తెలిస్తే మరో పదిమంది కామాంధులు ఈమె చుట్టూ చేరుతారు!" అంది వార్డెన్.

శాంతి, ఆమె ఫ్రెండ్స్ భయం భయంగా చూస్తున్నారు. ఇప్పుడు సునీల ఏం చేయాలి? అని అందర్నీ వేధిస్తున్న జటిలమైన ప్రశ్న.

"అబార్షన్ చేయిస్తే...?" నసిగింది రుచిక.

"అంటే మీ సుఖంకోసం మరో ప్రాణిని దారుణంగా హత్య చేస్తారా? అయినా ఐదో నెలలో అబార్షన్ చేయరు!"

"మరిప్పుడెలా?" ఆందోళనగా అడిగింది హైమ.


"కనేసి చెత్తకుండీల్లో కుక్కలకు వదిలేస్తావా?" కర్కశంగా అంది వార్డెన్. ఆ మాటలకు చిగురుటాకులా వణికిపోయింది సునీల. నిస్సత్తువతో నిలబడలేక అక్కడే కూలబడింది.

"భయమెందుకు? మీలాంటి తొందరపాటు అమ్మాయిలకు ప్రేమకు, ఆకర్షణకు తేడా తెలియదు. స్వేచ్ఛకు, విశృంఖలత్వానికి తేడా తెలియదు. ప్రేమ మత్తులో ప్రేమికుడి మాటలన్నీ నిజాయితీగా కనిపిస్తాయి. చాలా సులభంగా లొంగిపోతారు. ఆ ఒక్క క్షణపు ఆనందానికి జీవితం మొత్తం బలి చేసుకునే ఆడపిల్లలు ఈ దేశంలో ఎంతమందో?" విచారంగా అని కళ్లు తుడుచుకుంది నీరజ.

అందరూ తలోమాట మాట్లాడడం మొదలుపెట్టారు. పరిష్కారంలేని సమస్య... ఎవరూ ఏమీ చెప్పలేని జటిలమైన సమస్య.

అలనాడు కుంతినుండి ఎంతో మంది స్త్రీలు పడిన మూగవేదన. ఎంతోమంది ఎన్ని బాధలు పడినా, ఎన్ని పురాణాలు విన్నా, ఎన్ని సినిమాలు చూసినా, మన చుట్టూ రోజూ ఎన్ని సంఘటనలు జరుగుతున్నా, రోజురోజుకు కొత్త సమస్యలు ఎందుకు పుట్టుకొస్తున్నాయి? వయసు, వయసులోని ఆకర్షణలు ఎంత ఎత్తైనవో? ఎంత ప్రమాదకరమైనవో? వీటికి ముగింపు..?

ఇప్పుడు సునీలను ఏం చేయాలి? సునీల బాధపడకూడదు,



లోపల ఉన్న పసిబిడ్డ ప్రాణానికి హాని జరగకూడదు. ఏం చేయాలి?

నీరజ తీవ్రంగా ఆలోచిస్తూ పచార్లు చేస్తోంది. సునీల పరిస్థితి చూసిన శాంతి, ఆమె స్నేహ బృందం తొందరపాటుగా శాంతిని ప్రేరేపించినందుకు ఆమెకు సారీ చెప్పారు. ఇప్పుడు అందిరికీ సునీల సమస్య గురించే బాధ. ఏంచేయాలి? ఈ సమస్యకు పరిష్కారం ఏమిటి?

వార్డెన్ నీరజ అందర్నీ పిలిచింది. "మీకందరికీ రెండు రోజులు గడువు ఇస్తున్నాను. ఎవరూ నష్టపోకుండా, ఎవరికీ హాని జరగకుండా ఉండే పరిష్కారం చెప్పండి. ఆ పరిష్కారం వలన ముందుముందు కూడా ఎవరూ ఎవరినీ మోసగించినట్లు ఉండకూడదు. భ్రూణ హత్య చేయుటానికి వీలు లేదు. సునీల మానప్రాణాలకు. ఎలాంటి హానీ జరగకూడదు!" అని తన గదిలోకి వెళ్లిపోయింది. ఇప్పుడు అందరూ తలో విధంగా ఆలోచిస్తున్నారు.



## ద్వానాశాస్త్రికి పురస్కారం

ప్రముఖ రచయిత డాక్టర్ ద్వా.నా. శాస్త్రికి వివిధ సాహితీప్రక్రియలలో చేస్తున్నకృషికిగాను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ ఏటుకూరి వెంకటనరసయ్య స్మారక పురస్కారాన్ని ప్రకటించింది. సమీక్షకుడిగా, విమర్శకుడిగా పేరొందిన ద్వా.నా. శాస్త్రి అమలాపురం ఎస్.కె.బి.ఆర్. కళాశాలలో రీడర్‌గా పనిచేస్తున్నారు. *తెలుగు సాహిత్యచరిత్ర, విమర్శ ప్రస్థానం, అక్షరచిత్రాలు, మన తెలుగు తెలుసుకుందాం* వంటి పదహారు పుస్తకాలు రచించారు.

000 000 000

మరో రెండు రోజుల తరువాత వార్డెన్ నీరజ అందరినీ సమావేశపరిచింది.

"చెప్పండి, ఏం ఆలోచించారు?" అని అడిగింది.

"ఇది సునీల జీవిత సమస్య. తనే ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలి!" అంది హైమ.

వార్డెన్ ఆమెవైపొకసారి తీవ్రంగా చూసింది.

"మేడమ్! సునీల ఇక్కడే హాస్టల్లో ఉండి కంటుంది. ఆ తరువాత మీరు 'ఎవరినీ మోసం చేయకూడదు' అన్నారు కాబట్టి యథాతథంగా చెప్పి ఆమెను మనస్ఫూర్తిగా ఇష్టపడినవాడికి ఇచ్చి పెళ్లి చేస్తే ...?" అంది నళినీ.

"నీ విశాల హృదయానికి నా జోహార్లు. పదిమంది పిల్లలు ఉన్న మగవాడిని కట్టుకోవడానికి ఆడపిల్లలు ముందుకు వస్తారు. కానీ, ఏ మగవాడూ పిల్ల తల్లిని పెళ్లిచేసుకోడు!" అంది వార్డెన్ నీరజ.

"ఈ రోజుల్లో విడాకులు తీసుకున్నవాళ్లను, విడోలను పెళ్లి చేసుకోవటానికి ముందుకు వస్తున్నారు..." అంది రుచిక.

"అలా వస్తున్నవాళ్లు నూటికి ఒకరో, ఇద్దరో! అక్కడా లొసుగులు ఉంటున్నాయి. వాళ్ల ఆదర్శాల వెనుక అమ్మాయిల అపురూప అందచందాలో, ఆస్తిపాస్తులో, ఉన్నత ఉద్యోగమో, అధికారబలమో ఉంటాయి. కేవలం ఆమె మీద సానుభూతితో చేసుకుని జీవితాంతం నిలబడినవారిని వేళ్లమీద లెక్కపెట్టవచ్చు!"

"ఇప్పుడు ఏం చేద్దాం మేడమ్?" సంశయంగా అడిగింది హైమ.

"ఐదో నెల దాటింది కాబట్టి డెలివరీ అయ్యాక ఆ పుట్టిన బిడ్డను ఏ అనాథ శరణాలయంలోనో, లేక పిల్లలు లేని దంపతులకో పెంచుకోవటానికి ఇచ్చేసి ... ఆ తరువాత సునీల తన చదువు ముగించి, మంచి ఉద్యోగం సంపాదించి... జరిగింది వివరించి సహృదయంతో ఒప్పుకున్నవాడిని పెళ్లాడితే...?" అడిగింది రుచిక.

"స్టాపిట్! మీకు పిల్లను కని వదిలేయుటం అంటే బొమ్మలాటగా ఉందా? ఆమెకు జీవితాంతం మూగ వేదన. మాతృహృదయం మీకేం తెలుసు?" అరిచినంత పని చేసింది నీరజ. ఆమె అరుపుకు అందరూ బిక్కచచ్చిపోయారు.

"ఏం చేయాలో నాకు తెలుసు! మీ రూముల్లోకి వెళ్లి బుద్ధిగా చదువుకోండి. ఇక ముందు ఎవరైనా ఇలాంటి పిచ్చివేషాలు వేశారో మీ గతీ ఇంతే అవుతుంది!" అంది.

మారు మాట్లాడకుండా ఎవరి గదుల్లోకి వారు వెళ్లిపోయారు.

000 000 000

ఆ రోజు పార్కులో కలిశారు శాంతి, మురళి.

"ఆ రోజు ... నా బర్త్‌డే పార్టీకి ఎందుకు రాలేదు?" కినుకగా అన్నాడు మురళి.

"మా హాస్టల్లో ఓ అమ్మాయి ఒకతనివల్ల మోసపోయింది. ఆ రోజు చాలా గొడవ జరిగింది. ఆ టెన్షన్‌లో రాలేకపోయాను. నిజానికి అలా రాత్రిపూట రావాలంటే నాకు భయమే!"

"అంటే...? నేనంటే నమ్మకం లేదా?"

అతనికి ఆమె మౌనమే సమాధానం అయింది.

"నిజానికి నేను భయపడాలి. నన్ను ప్రేమలో ముంచేసి చదువుకోగానే మీ వాళ్ల దగ్గరకి ఎగిరిపోతావని నేను భయపడాలి. నిజం చెప్పాలంటే, ఎపుడెప్పుడు అమెరికాలో వాలిపోవాలా అని ఎదురు చూస్తున్నాను. హెచ్1 వీసాకోసం అప్లై చేస్తే మూడుసార్లు వెళ్లాను. దొరకలేదు. నా అదృష్టానికి దేవతలా నువ్వు దొరికావు. నిన్ను కట్టుకుని అయినా అమెరికా అనే స్వర్గధామంలో అడుగుపెడదామని కలలు కన్నాను. ఇక నేను నిన్ను మోసం చేసే ప్రసక్తి ఎక్కడ ఉంది? నిశ్చింతగా చదువుకో! మా వాళ్లెవరికీ ఈ పెళ్లి నచ్చదు. అయినా నా బాగోగులు పట్టించుకోనివాళ్లు నాకూ అక్కరలేదు. నీ పరీక్షలు అవగానే రిజిస్టర్ మారేజ్ చేసుకుందాం. ఇద్దరం అమెరికా వెళ్లిపోదాం. ఏమంటావ్?"

మనసులో మాట ఏదీ దాచకుండా తనముందు చెప్పిన అతని నిజాయితీకి ఎంతో ఆనందపడింది శాంతి. అంత మంచిమనిషి తన ప్రేమికుడు అయినందుకు అతని పట్ల ప్రేమ ఎంతో పెరిగిపోయింది.

"ఈ ఆదివారం నేను ఊరు వెడుతున్నాను. ఇక్కడే ఉంటే నిన్ను చూడకుండా ఉండలేను. అందుకే నీ పరీక్షలు అయ్యేవరకూ రాను. ఆల్ ది బెస్ట్!" అని చెప్పి వెళ్లాడు మురళి. శాంతి హాస్టల్‌కి వచ్చేసింది.

అందరికీ పరీక్షలు దగ్గరపడుతున్నాయి. సునీలకు నెలలు నిండుతున్నాయి. ఆమెను చూస్తే వాళ్లందరికీ ఆందోళనగా ఉండేది. అందరూ బుద్ధిగా చదవటం మొదలుపెట్టారు. సునీల కూడా పట్టుదలగా చదివింది. అందరూ ఫైనల్ పరీక్షలు రాశారు. పరీక్షలు అయిన రెండు రోజులకు సునీలకు డెలివరీ అయింది. పరీక్షలు అయిపోయినా సునీల డెలివరీ కోసం ఎవరూ ఇళ్లకు వెళ్లలేదు. ఆ రోజు రాత్రి సునీల పండంటి పాపాయిని కన్నది. స్నేహితురాళ్లు వంతులు వేసుకుని ఆమెను చూసుకున్నారు. పదో రోజు ఆమెను హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేయాలి. ఇప్పుడేం చేయాలి?

మహర్'దిశ'

# సర్దుకుందాం రండి...

**ఇల్లు** కట్టగానే వాస్తు పండగ పూర్తి అయిందని అనుకుంటే పొరబాటే. వాస్తులో ఇల్లు కట్టడం ఒక భాగమేతప్ప అదే సర్వస్వం కాదు. వాస్తు ప్రకారం ఇల్లు కట్టడం ఒక ఎత్తు అయితే, వాస్తుప్రకారం ఇంట్లో సామాన్లు సర్దుకోవడం రెండో ఎత్తు. దానినిబట్టి చూస్తే వాస్తు అంతా మేస్త్రీ చేతుల్లోనే ఉందనుకోకూడదు; మన చేతుల్లోకూడా కొంత ఉంది. నైరృతిలో మాస్టర్ బెడ్ రూమ్ ఉండాలని విశాలమైన గది కట్టుకుంటాం. ఓకే. అక్కడ బరువు ఎక్కువ ఉండాలికాబట్టి ఆ పని చేశామని 'వాస్తు కాలర్' ఎగరేసి చెబుతాం. అంతమాత్రాన వాస్తు ప్రయోజనాలన్నీ సమకూరవు. ఆ గదిని ఖాళీగా పెట్టకూడదు. ఆ గదిలో వీలైనన్ని బరువైన సామాన్లు అమర్చుకోవాలి. ఇంట్లో ఉన్న బీరువాల్లో అతి ఎక్కువ బరువైన బీరువాను నైరృతి గదిలో నైరృతి మూలలో పెట్టాలి. ఆ బీరువాలో అంతో ఇంతో డబ్బు పెట్టాలి. బీరువా తూర్పుముఖం చేసి ఉండాలా, ఉత్తర ముఖం చేసి ఉండాలా అన్న ప్రశ్న ఎదురవుతుంది. ఉత్తర ముఖం చేసి ఉంటే ఎక్కువ సుఖం. నైరృతిలో పట్టెమంచంగాని, డబుల్ కాట్‌గాని ఉండడం వాస్తురీత్యా శ్రేయస్కరం. నైరృతి గదిలో చాపమీద పడుకోవడంకన్నా మంచంమీద పడుకోవడం వాస్తురీత్యా మంచిది.

ఆగ్నేయం అనగానే ఎవరికైనా కిచెన్ గుర్తుకు వస్తుంది. కిచెన్ రూమ్ వాస్తురీత్యా ఉండడంతోపాటు అక్కడ ఒంట చేయడంకూడా ముఖ్యమే. అయితే నైరృతి గది తర్వాత ఆగ్నేయం గదిలో ఒంట చేసుకోవడం ఉత్తమం. కొంతమంది ఇళ్ల యజమానులు నైరృతి గది ఉన్నా, ఆగ్నేయం గదిలో పడుకుంటూ ఉంటారు. ఇది సమర్థనీయం కాదు. అలాగే ఈశాన్యం గది ఖాళీగా ఉండాలని వాస్తు శాస్త్రవేత్తలు చెబుతుంటారు. అయితే, ఆ గదిలో ఎక్కువ ఫర్నిచర్ పెడితే బరువు పెరిగిపోతుంది. ప్రత్యేకించి ఈశాన్యంలో బీరువాలు పెట్టడం శ్రేయస్కరం కాదు. మిగతా గదుల్లో బీరువాలు లేకుండా ఒక్క ఈశాన్యం గదిలోనే బీరువా పెట్టుకోవడం శిరోభారమే. ఈశాన్యం గదిలో ఇనుపసామాన్లను వీలైనంత తక్కువగా ఉంచడం మంచిది.

ఒండగానే సరిపోదు. ఒండిన ఆహారాన్ని ఆరగించడానికికూడా శాస్త్రం ఉంది. పశ్చిమంలో డైనింగ్ టేబుల్ వేసుకోవడం మంచిది. స్థలంలో ఈశాన్యం ఎక్కువ ఖాళీగా ఉండాలని తు.చ. తప్పకుండా పాటిస్తారు. అయితే, అక్కడ చెత్తాచెదారం, తుప్పుపట్టిన సామాన్లు, చీపుర్లు పారేస్తుంటారు. అక్కడే పాదరక్షలు విడిచి పెడుతుంటారు. ఏమాత్రం పరిశుభ్రత పాటించరు. అలాంటప్పుడు ఈశాన్యంలో ఖాళీస్థలం ఉన్నా, ఈ కారణంగా వాస్తురీత్యా సత్ఫలితాలు రావు. వాయువ్యం గది పిల్లల బెడ్‌రూమ్‌గా మంచిది. ఇంటి యజమాని బెడ్ రూమ్‌గా ఉండవలసిన నైరృతి గదిలో పిల్లలుగాని, పిల్లల బెడ్ రూమ్ అయిన వాయువ్యంలో ఇంటి యజమానిగానీ పడుకోవడం అభిలషణీయం కాదు.

పశ్చిమ, దక్షిణాల గోడలకుమాత్రమే అటకలు ఉండాలని; తూర్పు, ఉత్తరం గోడలకు ఉండకూడదని వాస్తువేత్తలు చెవిలో ఇల్లు కట్టుకుని మరీ పోరుతారు. ఒకవేళ తూర్పు, ఉత్తరం గోడలకు అటకలు ఉన్నాయే అనుకుందాం. అటువంటి పరిస్థితుల్లో తూర్పు, ఉత్తరం గోడల అటకలమీద ఎటువంటి సామాన్లు పెట్టకుండా ఉండడం మంచిది. దేవుడి పటాలను ఈశాన్యంలో పెట్టాలంటారు. అయితే, దేవుడి పటాలను పెట్టే మందసంకూడా పెద్ద బరువు ఉండకూడదు.

ఫలానా దిక్కులో ఫలానా రకం ద్వారం ఉండాలని చెబుతున్నారు. తూర్పు, ఉత్తర ద్వారాలు ఎత్తు తక్కువలో విశాలంగా ఉండాలని; పశ్చిమ, దక్షిణ దిశల్లో ఎత్తు ఎక్కువతో తక్కువ వెడల్పు ఉండాలని అంటున్నారు. వాస్తుసూత్రాలు పాటించేటప్పుడు గుడ్డిగా కట్టడ మొక్కదాన్నే పట్టించుకోకుండా, కాస్త ఫర్నిచర్‌మీదకూడా దృష్టి పెట్టడం మీకు ఆరోగ్యకరం. మీ ఇంటిల్లిపాదికీ ఆరోగ్యకరం.

అందువల్ల సామాన్లను సర్దుకుందాం రండి.

వాస్తుబ్రహ్మ
టి.ఎస్. నారాయణరావు

స్నేహితురాళ్లందరూ వార్డెన్ రూమ్ దగ్గర చేరారు.

"ఇప్పుడు సునీల ఎక్కడికి వెడుతుంది మేడమ్?" అందరిదీ అదే ప్రశ్న.

అన్నిటికీ వార్డెన్ చిరునవ్వే సమాధానం అయింది. అందరూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు.

"బిడ్డతో హాస్టల్‌కు రావటానికి లేదు కదా, మేడమ్!.... " నసిగింది హైమ.

"దానికి ఏర్పాట్లు చేశాను. మరో గంటలో వాన్ వస్తుంది. రెడీగా ఉండండి!" అంది. మరో మాటకు తావీయకుండా ఫోన్ దగ్గరకి వెళ్లింది. ఆమె అంతకన్నా వివరించదని బిక్క ముఖాలు వేసుకుని వెళ్లిపోయారంతా.

మరో గంటలో వాన్ రాగానే బిలబిలమంటూ అందరూ వచ్చారు. వాళ్లు వెళ్లేసరికి అన్నీ సర్దుకుని రెడీగా ఉన్నారు సునీల, కిరణ్.

అక్కడ కిరణ్‌ను చూసి అంతా ఆశ్చర్యపోయారు.

"అంతగా ఆశ్చర్యపోకండి! కిరణ్‌కు, సునీలకు నేనే దగ్గరుండి రిజిస్టర్ మేరేజ్ జరిపించాను. ఆరు నెలల కోసం కిరణ్ అమెరికా వెడుతూ సునీలను హాస్టల్‌లో ఉండమన్నాడు!" అంది నవ్వుతూ నీరజ.

"ఓహో! ఇదంతా సునీల, వార్డెన్ కలిసి ఆడిన నాటకం అన్నమాట!" ఆమె చేతిలో ఫూల్స్ అయినందుకు అందరికీ కోపం వచ్చింది.

"అమెరికన్ కల్చర్‌కు అలవాటు పడలేక శాంతిని వాళ్లవాళ్లు ఇక్కడ పెట్టి చదివిస్తున్నారు. మరి ఆమెను కాపాడాల్సిన బాధ్యత నాకు లేదంటారా? ఆ రోజు సునీల రాక కాకతాళీయంగా జరిగింది. అది శాంతిని కాపాడింది!" అంది నీరజ.

"మా అమ్మాయి పుట్టిన సందర్భంగా ఈ రోజు రాత్రి మా ఇంట్లో మీ కందరికీ బ్రహ్మాండమైన డిన్నర్ అరేంజ్ చేశాను, పదండి! ఇంటిదగ్గర నా ఫ్రెండ్స్ కూడా ఎదురు చూస్తుంటారు!" అన్నాడు కిరణ్.

అంతా కిరణ్ ఇంటికి బయలుదేరారు. పార్టీలో ఒక్కొక్కరినీ పరిచయం చశాడు కిరణ్.

పార్టీ మధ్యలో "అన్నయ్యా! సారీ, లేటయింది. దారిలో కారు ట్రబుల్ ఇచ్చింది!" అంటూ వచ్చింది కిరణ్ కజిన్ సిస్టర్ ఉమ.

"ఇంతకీ మా మేనల్లుడూ, బావ ఎక్కడ?" అన్నాడు కిరణ్.

"అదో వస్తున్నారు!" అంటూ చూపించింది ఉమ.అందరి దృష్టీ అటు పడింది. రెండేళ్ల బాబును ఎత్తుకుని వస్తున్నాడు మురళి. అతన్ని చూసిన అందరూ ఖంగుతిన్నారు. శాంతికి కాళ్లకింద భూమి కదిలినట్లే అనిపించింది. అక్కడ వాళ్లందరినీ చూసిన మురళి ముఖంలో నెత్తురు చుక్క లేనట్లు పాలిపోయింది. ■